

రేవతి పనంతా తెమిలేసరికి పదకొండు గంటలయింది. శేఖర్ ఆఫీసుకెళ్ళిపోయాడు పనిమనిషి వెళ్ళిపోయింది. ఒంటరితనం...

కాసేపు పేపరు ముందరేసుకుని చూసింది. విసుగ్గా పారేసి నిలువుటద్దం ముందు నిలబడింది.

ఫోన్ రింగయింది.

ఆలోచనల నుండి తేరుకొని ఫోన్ రిసీవ్ చేసుకుంది.

"హలో!...."

"హలో! దయచేసి ఒకసారి 'బీనా'ని పిలుస్తారా? ప్లీజ్...."

"ఎవరు కావాలి'...."

"బీనా... బీనా కావాలండి" బొంగురు గొంతు.

"రాంగ్ నంబర్. ఆ పేరుతో ఎవరూ లేరిక్కడ"

"ప్చ్'.... మళ్ళీ రాంగ్ నంబరొచ్చింది" అతనాశ్చర్యపోలేదు. సారీ! మీకు శ్రమనిచ్చాను" ఎంతో మర్యాదగా అన్నాడు.

"మరేం ఫర్వాలేదండి...."

"థాంక్స్...." ఫోను పెట్టేసాడు.

మరో నిమిషంలో మళ్ళీ ఫోను రింగయింది.

ఒక చేత్తో ఫ్లవర్‌వాజ్‌లో సర్దుతున్న పూలు పట్టుకుని మరో చేత్తో ఫోనందుకుంది.

"హలో...."

"ఓహ్. మళ్ళీ రాంగ్‌నంబరేననుకుంటాను. అంతేకదండీ?"

"ఎవరూ మాట్లాడేది. మీకేనంబరుకావాలి?"

"నేనండీ, బీనాకోసం ఫోన్ చేసానిందాక మీరే మాట్లాడారు. మీకు మళ్ళీ శ్రమఇచ్చాను"

"ఫర్వాలేదండి. ఫోన్లో ఒక్కోసారలా అవుతుంది"

"మీరేం అనుకుంటున్నారో ఏమో అయామ్ రియల్లీ సారీ..."

"అబ్బే.... నేనేం అనుకోవటంలేదు. నెవర్ మైండ్"

"మీరు చాలా మంచివారులా ఉంది.. థాంక్స్...." ఫోన్ పెట్టేసాడు.

ఒకసారి 'రిసీవర్' కేసి చూసి పెట్టేసింది.

'ఫ్లవర్‌వాజ్'లో పూలు సర్దేసి సోఫాలో అలా వెల్లకిలా పడుకుంది. 'సీలింగ్ ఫ్యాను' నెమ్మదిగా తిరుగుతోంది. ఆమెలో ఆలోచనలు కదులుతున్నాయి. తనకేగాని ఓ కొడుకో, కూతురో ఉంటే శేఖర్ కొంత బాధ్యత తెలుసుకొనయినా దారిలో పడివుండేవాడేమో. ఏం చేయాలి? అతన్ని వ్యసనాలనుండెలా తప్పించాలి....

ఫోను రింగయింది మళ్ళీ. రిసీవ్ చేసుకుంది.

"హలో...."

"మళ్ళీ రాంగ్ నంబరే, అంతే కదండి"

"మీరు తిప్పిన నంబరిదికాకపోతే అంతే మరి"

"నన్ను గుర్తుపట్టేసారులా ఉందే!"

"ఊఁ...."

"మీ ఫోన్ నెంబరెంతండీ?"

చెప్పింది.

"అలా చెప్పండి. ఒక్క నెంబరు తేడాతో మీనెంబరొస్తుంది. నా ఫోన్‌లోనే ఏదో 'ఫాల్టు' ఉండవచ్చు. కంప్లైంట్ ఇస్తాను. సారీ ఫర్ ది ట్రబుల్...."

ఫోన్ పెట్టేయబోతుంటే వినబడింది. "మీరేమీ అనుకోకపోతే ఓ మాట చెప్పనా?"

"చెప్పండి"

"మీ గొంతు...." కాస్త మొహమాటపడుతూ చెప్పాడు. "మీ గొంతు చాలా బాగుంది...."

"థా....థాంక్స్ ..." తెలియకుండానే అనేసింది.

"మీ గొంతులాగే... మీరూ చాలా బాగుంటారనుకుంటాను. మీ భర్త అదృష్టవంతుడు" ఫోను పెట్టేసాడు.

కొన్ని క్షణాలు ఫోనుకేసి అలాగే చూస్తూ ఉండిపోయింది. ఈ కాస్త సంభాషణలో తనో పెళ్ళయిన స్త్రీనని ఎలా ఊహించగలిగాడు! చిన్నగా నవ్వుకుంది. తన గొంతు బావుంటుంది. నిజమే....

* * * *

మరుసటి రోజు దాదాపు అదేవేళకి పేపరు చూస్తున్నది....

ఫోను మోగింది. అనుకోకుండానే రేవతికి 'రాంగ్ నంబరు' గుర్తుకొచ్చాడు.

ఫోనందుకుంది. "హలో...."

"హలో... రాంగ్‌నంబరే కదండీ...."

"మీరు బీనాకోసం చేసివుంటే ఇది రాంగ్ నంబరే"

"నన్ను బాగా గురుపెట్టుకున్నారే!

"ఆఁ..."

"ఈ ఫోన్‌తో వేగలేక చస్తున్నానండి. మీరేం పనిలో ఉన్నారో ఏమో! అనవసరంగా 'డిస్టర్బ్' చేసాను"

"అబ్బే.... పనిలో లేనండి...."

"మొహమాటానికలా అంటున్నారు. అవునా?"

"నో....నో.... నిజంగా పనేమీ లేదు"

"అయితే ఓ పని చేయండి"

"చెప్పండి...."

"కాసేపు నాతో మాట్లాడండి. మీ గొంతు మరీమరీ వినాలనిపిస్తుంది"

"........"

"వింటున్నారా?.... పోనీ మీకిష్టంలేకపోతే వద్దులెండి"

"ఫర్వాలేదు. చెప్పండి"

"మీవారేం చేస్తుంటారు?

"అది తప్ప ఇంకేమయినా అడగండి"

"ఏం?"

"అది చెప్తే ఓ పెద్ద గ్రంథమవుతుంది"

"అయితే తప్పక తెల్సుకోవాల్సిందే!.... ఏమయినా గ్రంథసాంగులా.... కొంపదీసి"

"ఆఁ.... చాలా...."

"అయితే రాత్రిళ్ళు సరిగ్గా ఇంటికి రారన్న మాట."

"..... ...."

"మరి మీకెలా ఉంటుంది?"

"ఎలా అంటే!"

"ఆయన బయట అమ్మాయిలతో.... మీరు ఇంట్లో.... దాంపత్యజీవితం సరిగ్గాలేక....ఎక్కువగా మాట్లాడేస్తున్నాననుకోకండి.... జస్ట్.... ఫ్రెండ్లీ.... అంతే"

"వ్వ్.... ఏంచేయమంటారు చెప్పండి"

"అవసరానికి ఆదుకున్నవాడే స్నేహితుడు... ఏమంటారు?"

"కరెక్ట్!..." కొంతసేపు నిశ్శబ్దం.

"మీ అవసరానికి నేను పనికొస్తానేమో!"

"వ్వాట్?"

"ఏమయినా తప్పుగా మాట్లాడానా?"

"మీకే తెలియాలి"

"మరి...."

"..... ...."

"ఇంకోసారి రాంగ్ నంబరు రాకుండా జాగ్రత్తపడతాను. సారి...." ఫోను పెట్టేసాడు.

ఆ రోజు అతడు మళ్ళీ ఫోన్ చేయలేదు. తెలియకుండానే ఆ సంఘటన గుర్తుకొచ్చింది.... రాత్రి పడుకోబోయేముందు. పాపం! చాలా నొచ్చుకొనుంటాడు.

* * * *

రాత్రి పన్నెండయిపోయింది. శేఖర్ తూలుకుంటూ వచ్చి అలానే మంచంమీద పడి నిద్రపోయాడు. బూట్లు విప్పేసి అతనికేసి చూస్తూ సోఫాలో పడుకుంది. పీకలదాకా తాగి వచ్చాడు. ఇప్పటివరకు ఎవరో ఏర్పాటు చేసిన అమ్మాయితో గడిపివుంటాడు. మొహంమీద, షర్టుమీద 'లిప్‌స్టిక్' మరకలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఇంటికొచ్చేసరికి ఇదీ పర్యవసానం!

ఈమధ్య మరీ మితిమీరిపోతున్నాడు. ఏడుపూ, కోపమూ వచ్చాయి రేవతికి. నిద్రపట్టని సుషుప్తిలో ఆమె ఆలోచనలు క్రమంగా ఓ రూపుదిద్దుకోసాగాయి.

* * * *

అప్పుడే స్నానం చేసి టవలు చుట్టుకుని వచ్చింది. అక్కడక్కడ నీటి తడి ఇంకా ఆరలేదు. బట్టలు మార్చుకోవటానికి టవలు విప్పబోతుంటే.... ఫోను మోగింది.

ఉన్నఫళంగా వచ్చి ఫోనందుకుంది.

"నేనే...." అన్నాడతను.

"రాంగ్‌నంబరా?"

"కాదు, మీ నంబరే చేసాను."

"ఫరవాలేదే!"

"సారి...."

"నో సారీ...."

"ఏం చేస్తున్నారు?"

"నిజం చెప్పనా?"

"నిజమే చెప్పండి."

"చెప్పకూడదనిదయితే?"

"తప్పక చెప్పండి."

"ఇప్పుడే స్నానంచేసి వచ్చాను. బట్టలేసుకోబోతుంటే మీరు ఫోన్ చేసారు."

"అంటే.... మీరింకా బట్టలేసుకోలేదా!"

"అవును."

"అంటే ఇప్పుడు మీరు.... మీరు.... బట్టల్లేకుండా...."

"అవును." చిన్నగా నవ్వింది అతనికి వినబడేలా.

అతడు విన్నాడు. కానీ మాట్లాడలేదు.

"మాట్లాడరేం...." చొరవ తీసుకుంది.

"..........."

"హలో.... ఉన్నారా?...."

"ఆ.... ఆ.... ఉన్నాను."

"మరి మాట్లాడరేం...."

"మిమ్మల్ని ఊహించుకుంటున్నాను."

"నన్నా!.... ఎలా ఊహించుకుంటున్నారు.

"ఇప్పుడు ఒంటిమీదేమీ లేకుండా తడిఆరని శరీరంతో నగ్నంగా నిలబడి నాతో మాట్లాడుతున్నారుకదూ?...." అతనిగొంతు చిన్నగా వణుకుతోంది.

"ఊఁ...."

"అలాగే ఊహించుకుంటున్నాను."

"ఊహించుకోనటమెందుకూ...."

"అంతకన్నా ఏం చేయగలను మరి."

"....రావచ్చుగా...." నెమ్మదిగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.

"ఇంట్లో ఎవరూ ఉండరా?.... మరి, మీ ఆయన...."

"అదంతా నాకొదిలేయండి."

"మీ అడ్రసు చెప్పండి."

ఆమె చెప్పింది.

"అరగంటలో మీ ముందుంటాను. కాని.... నాకు మొహమాటమెక్కువ."

"సరే, మీ మొహాన్ని ఎక్కడయినా దాచుకొని రండి" గలగల నవ్వేసింది.



## కనపడంటలేదు

తెలుగులో నెం. 1 హ్యూమర్ రైటర్‌గా, ఈ మధ్యకాలంలో సస్పెన్స్ థ్రిల్లర్స్ వ్రాసి బిజిరైటర్‌గా, ఇవన్నీగాక టి. వి. సీరియల్స్‌తో ప్రేక్షక లోకాన్ని కూడా అలరిస్తున్న శ్రీ యర్రంశెట్టి శాయి గారు "కొంగుచాటు కృష్ణుడు" స్క్రిప్టుతో సహా గత వారం రోజుల్నుంచీ కనిపించటం లేదు.

పట్టుకుని మాకు స్క్రిప్టు అందించిన వారికి సంవత్సరం పాటు స్రవంతి బహుమతి.

—ఎడిటర్

# హాస్య గణపతీయం

దట్టమైన అడవులు.

ఎక్కడా నరసంచారం అనేదే కనిపించడం లేదు...చుట్టూ చిక్కని పొదలు ఎత్తయినచెట్లు. దూరాన ఎక్కడోఉన్న జలపాతం హోరు వినిపిస్తున్నాయి. ఆ పచ్చని చెట్లమీద ఎక్కడో కొమ్మమీద "కూహూ" అంటూ కోయిలగానం మరోప్రక్క చిన్న చెట్లమీద ఉన్న పిచ్చుకల "కిచః కిచః" ధ్వనులు వినిపిస్తున్నయ్.

అంతలో—

"నన్ను వదిలిపెట్టు" అంటూ పెద్దగా ఓ స్త్రీ ఆర్తనాదం. "నిన్ను వదిలిపెట్టనే ఈ రోజు నీ అంతుచూస్తానే' అంటూ మరో మగవాని మాట.

ఆమె పెద్దగా "నన్ను రక్షించండి' నన్ను కాపాడండి" అంటూ ఆ చెట్ల గుబురులకు అడ్డంగా ఏ దారి దొరికితే ఆ దారినే ఆమె పరిగెడుతుంది.

"అహ... హ....హ" అంటూ వికటాట్టహాసంచేస్తూ విలన్‌గారు ఆ




కన్నె లేడిపైన పడబోయాడు. ఇంతలో దగ్గరలోఉన్న ఓ పెద్దరాయిని పైకెత్తి "ఛీ దుర్మార్గుడా. ఒక్కఅడుగు ముందుకువేసేవో నీతల పది ముక్కలు అయిపోతుంది' అంటూ డైలాగ్ చెప్తున్న ఆ తెలుగుఅబల కాలుజారి వెల్లికిలగా పడిపోయింది. పడినవెంటనే పైటకొంగు జారి

"అలాగే."

"ఎక్కడ దాచుకొని వస్తారు?"

"చూస్తారుగా."

"మీకోసం ఎదురుచూస్తూ ఉంటాను."

* * * *

దాదాపు అరగంటకి 'డోర్ బెల్' మోగింది. ముగ్ధమనోహరంగా అలంకరించుకొని అద్దం ముందు తన అందాలకి తుదిమెరుగులు దిద్దుకుంటున్న రేవతి ప్రతిబింబంకేసి చిన్నగా నవ్వింది.

"కమీన్..." అంటూ పక్కగదిలోకెళ్ళిపోయింది.

తలుపు తెరుచుకొని లోపలికొచ్చాడతను. ఒక చేతిలో 'బ్రీఫ్‌కేస్' మరోచేతిలో మోటార్ సైకిల్ 'కీస్', తలకి హెల్మెట్.... దానితాలూకు నల్ల అద్దం అతని మొహాన్ని పూర్తిగా కప్పేస్తుంది. 'కీస్' జేబులో వేసుకుంటూ ఆకంగాల 'బటన్ నైఫ్' నొకసారి తడిమిచూసుకున్నాడు. గదిలో ఎవరూ కనబడలేదు. తలుపు మూసి సందేహిస్తూ రెండడుగులు వేసి ఆగిపోయాడు.

దారికడ్డంగా ఓ ఎత్తయిన టీపాయ్.... దాని మీద ఎరుపుదారంతో చక్కగా ఎంబ్రాయిడరీ చేయబడిన తెల్లని సిల్కుగుడ్డ నీటుగా పరిచి ఉంది. దానిమధ్య విచ్చుకున్న తడిఆరని ఓ ఎర్రగులాబి.... దాన్నంటుకొని ఓ 'మనిలా' కవరు.... కవరుమీద "ఫర్ మిష్టర్ రాంగ్ నంబర్" కొట్టొచ్చేట్టు కనబడే అక్షరాలు.... బ్రీఫ్‌కేస్ కింద పెట్టేసి నెమ్మదిగా ఆ కవరు తీసుకొని విప్పాడు అప్రయత్నంగానే.

మైడియర్ మిష్టర్ రాంగ్‌నంబర్ !

మీకు స్వాగతం పలకటానికి ముందు మరో విషయం చెప్పాలి. అదేమిటంటే—

తాళికట్టిన నా భర్త ఎటువంటివాడయినా, ఎన్ని తప్పుదార్లు తొక్కినా చివరకి నాదారికి వస్తాడన్న నమ్మకం నాకుంది. భర్తనే దైవంగా భావించి ఆరాధించే సంస్కారాన్ని, సహనాన్ని ప్రబోధించే తెలుగు సాంప్రదాయంలో పుట్టి పెరిగాను.

చాలా అరుదుగా కాని భర్తతో దాంపత్య సుఖానికి నోచుకోలేని నేను.... అవకాశం వస్తే మీలాగే మానసిక, శారీరక బలహీనతలకి లోనై, నైతికంగా పతనమవుతానేమోననేకదూ మీరనుకున్నారు ! నాకు తెలుసు, కాని అది పొరపాటు. అయితే మరెందుకీ ఆహ్వానమంటారా ?

చెప్పకుండానే మీ మనోభావాలని అర్థం చేసుకుని మసలుకునే నేను.... మీ అర్ధాంగిని. మీరు గొంతుమార్చి మాట్లాడినంత మాత్రాన మిమ్మల్ని పోల్చుకోలేనంత అమాయకురాలిని కాదు. అందుకే ఈ ఆహ్వానం !

తన భర్తలో ఓ గొప్ప వ్యక్తిత్వాన్ని, మంచి సంస్కారాన్ని ప్రతిభార్యా కోరుకుంటుంది, నేనూ అదే కోరుకుంటున్నాను.

అంతా మరిచిపోయి ప్రస్తుతానికి వస్తే.... డియర్ హబ్బీ !.... నేను మీకోసం ఎదురుచూస్తున్నాను.... బెడ్‌రూంలో....

మీ

రేవతి

హెల్మెట్ తీసి పక్కన పెట్టాడు శేఖర్. అతని వదనంలో పశ్చాత్తాపం....కనుకొలుకుల్లో రెండు కన్నీటిచుక్కలు.... జేబులోంచి 'బటన్ నైఫ్' తీసి ఆ ఉత్తరంమీద పెట్టేసాడు. అరుణోదయంలా విచ్చుకున్న ఎర్రగులాబీని నెమ్మదిగా దోసిట్లోకి తీసుకుని కదిలాడు....రేవతికోసం.... తన రేవతికోసం....

– దంతూరి పండరినాథ్

ఫోన్ నం: 75271

హైదరాబాదు